بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 13.10.2017 (TELUGU)**

## మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ నమ్మమని నా పై నా జమాఅత్‌పై ఆరోపణ గలదు. ఇది మా పై గొప్ప ఆరోపణ. మేమెంత జ్ఞానము, అవగాహనతో ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియాగా నమ్ముతామో, విశ్వసించుతామో దానిలోని లక్షవ వంతు కూడ ఇతరులు విశ్వసించరు

*హజ్రత్ అమీరుల్ ముఅమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 13.10.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మార్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

مَا كَانَ مُحَمَّدٌ اَبَآ اَحَدٍ مِّنۡ رِّجَالِكُمۡ وَلٰكِنۡ رَّسُوۡلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ ؕ وَكَانَ اللّٰهُ بِكُلِّ شَىۡءٍ عَلِيۡمًا (అహ్‌జాబ్:41)

అనగా ముహమ్మద్ మీ వలె నున్న పురుషులలో ఎవరికి తండ్రి కాడు. అతడు అల్లాహ్ ప్రవక్త. సందేశహరులందరిని ధృవపరచునట్టి వాడు. అల్లాహ్ సర్వజ్ఞుడు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. పాకిస్తాన్‌లో అప్పుడప్పుడు ఏదో ఒక రకంగా అహ్మదీయులకు వ్యతిరేకంగా రాజకీయ నాయకులు, ధర్మ పండితులు తమ కోపమును ప్రదర్శించుచుందురు. జాతిని తమకు అనుకూలంగా మార్చుకొనుటకు, ఖ్యాంతి గడించుటకు వారి దృష్టిలో ఇది అన్నిటి కంటే సులభమైన మార్గము. ముస్లిముల మనోభావాలను రెచ్చగొట్టుటకు అన్నిటి కంటే ఉత్తమ మార్గము ఖత్మె నబువ్వత్ మార్గము. ఒక రాజకీయ పార్టీ పేరు ప్రతిష్టలు దిగజారుచున్న సమయములో, ఒక రాజకీయ నాయకుని పట్ల ప్రజల అభిమానము తగ్గుచున్న సమయములో, నామమాత్రపు ధార్మిక పక్షములు రాజకీయ పేరు ప్రతిష్టలు పొందదలచిన సమయములో, ఇతర రాజకీయ పక్షములను లేదా రాజకీయ నాయకులను అపనిందకు గురి చేయవసిన సమయములో అహ్మదియ్యత్‌తో వారిని జోడించుచు విదేశి శక్తులకు తలొగ్గి వీరు అహ్మదీయులను ముస్లిములుగా గుర్తించుచున్నారు. నామ మాత్రముగా ఇస్లాం పట్ల బాధను వ్యక్తపరచుచున్న వీరు ప్రవక్తృత్వమునకు నష్టము వాటిల్లకుండా చేస్తాము, ఇటువంటి దౌర్జన్యము జరగనివ్వవమని అంటున్నారు. ప్రతి ఒక్కరికి రాజకీయ లక్ష్యములు గలవు. ప్రతి ఒక్కరికి తమ స్వార్థములు గలవు. కాని వీటిలో బలవంతముగా అహ్మదీయులను లాగుచున్నారు. ఎందుకనగా ఇది చాలా సులభమైన మార్గము. పాలక వర్గ ప్రభుత్వ శాసన సభ్యులు, ప్రతిపక్ష శాసన సభ్యులు కూడ అహమహమికతో అహ్మదీయులకు వ్యతిరేకంగా మాట్లాడుచున్నారు. పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో గత కొన్ని రోజుల క్రితం తమ స్వార్థముల కొరకు ఒక చట్టములో కొన్ని పదములను మార్చుటకు జరిగిన విషయములో ఇదే జరిగినది. పాకిస్తాన్ అసెంబ్లీలో మమ్ములను ముస్లిములుగా గుర్తించుటకు ప్రయత్నించాలని విదేశి శక్తితో మేమెన్నడు కోరలేదు. పాకిస్తాన్ ప్రభుత్వముతో కూడ యాచించలేదు. ఏదేని ఒక అసెంబ్లీ లేదా ప్రభుత్వము నుండి మేము ముస్లిములమనబడుటకు ఎలాంటి ధృవపత్రము మాకు అవసరం లేదు. మమ్ములను మేము ముస్లిములమని అంటాము. ఎందుకనగా మేము ముస్లిములమే. మమ్ములను అల్లాహ్ తఆలా అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిములుగా చేసెను. మేము కలిమా లాఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదర్రసూలుల్లాహ్ చదవుతాము. ఇస్లాం ప్రాథమిక సూత్రాలను, విశ్వాస ప్రాథమిక సూత్రాలను

మేము విశ్వసించుతాము. మేము పవిత్ర ఖుర్ఆన్‌ను నమ్ముతాము. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో తెలిపినట్లు, నేనిప్పుడే పఠించిన విధముగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించుతాము. మేము పూర్తి జ్ఞానముతో హ్రజత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని నమ్ముతాము. మేము ఖత్మె నబువ్వత్‌ను నిరాకరించుతామను ఆరోపణ, ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని నమ్మమని మాపై గల ఆరోపణ చాలా నీచమైనది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. వాస్తవమును గ్రహించి బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో ప్రవేశించే చాలా మంది అరబ్బులు ఇట్లందురు. జమాఅత్ గురించి మేము ధర్మ పండితులను అడిగినప్పుడు వారిట్లు తెలుపుతారు. అహ్మదీయులు పవిత్ర ఖుర్ఆన్‌ను నమ్మరు. వారు తమకు విడిగా ఒక ఖుర్ఆన్‌ను సృష్టించుకున్నారు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వీరు చివరి ప్రవక్తగా నమ్మక మిర్జా గారిని చివరి ప్రవక్తగా నమ్ముతారు. వీరి ఖిబ్లా వేరే. వీరు ఖానా కాబా వైపు ముఖము చేసి నమాజ్ చదవరు. మేము పరిశోధించినప్పుడు ఈ ధర్మ పండితుల భండారము బయట పడును. ఈ అహ్మదియేతర విద్వాంసులే తమ అసత్యము వలన అనేక మంది అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు కారకులగుచున్నారు. ఒక రకంగా ఈ మౌల్వీలు అబద్ధమాడి కూడ మన ప్రచారమునకు కారకులగుచున్నారు.

మేము పవిత్ర ఖుర్ఆన్‌ను నమ్మకపోవడము, ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ నమ్మకపోవడమెలా సాధ్యమగును. పవిత్ర ఖుర్ఆన్ దైవ గ్రంధమని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆకాశవాణీలు తెలుపును. సర్వ మేలుకు అదే చెలిమ అని నిర్ధారించును. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని తెలుపును. పవిత్ర ఖుర్ఆన్ గురించి వారి ఒక ఆకాశవాణి ఇట్లు గలదు. اَلْخَیْرُ کُلُّهٗ فِی الْقُرْآنِ అనగా సర్వ మేలు పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. వారింకా ఇట్లు తెలిపిరి. పవిత్ర ఖుర్ఆన్‌ను గౌరవించినవారు ఆకాశములో గౌరవము పొందెదరు. నా ఆకాశవాణీలను గౌరవించుమని ఎక్కడ చెప్పలేదు. వారి ఆకాశవాణీలు పవిత్ర ఖుర్ఆన్‌ను బలపరచును. వాటికి విడిగా ప్రత్యేక స్థాయి ఏమియును లేదు. మేలును అన్వేషించదలచినా, మార్గదర్శనము అన్వేషించదలచినా, సమాజములోని సమస్యల గురించి మార్గదర్శనము పొందదలచినా మేము పవిత్ర ఖుర్ఆన్ నుండే తీసుకొనెదము. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అనేక ఆకాశవాణీల వివరణ, విశ్లేషణ కూడ చేస్తాము. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అని తెలుపు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అనేక రచనలు గలవు. ఖాతమున్నబియ్యీన్ అను పదము యున్న మరో దైవవాణి ఇట్లు గలదు. صَلِّ عَلٰی مُحَمَّدٍ وَّآلِ مُحَمَّدٍ سَیِّدِ وُلْدِ آدَمَ وَخَاتَمَ النَّبِیِّیْنَ۔

అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఆదమ్ కుమారుల నాయకుడు, ఖాతముల్ అన్బియా ముహమ్మద్ కుటుంబముపై శాంతి సందేశములు పంపుము. ఈ దైవవాణి వివిధ సందర్భములలో రెండు మూడు సార్లు అయినది. మరో దైవవాణి ఇట్లు గలదు. کل برکۃ من محمد صلی اللہ علیہ وسلم అనగా ప్రతి శుభమునకు కారణము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం. వారు తమ పుస్తకము తజల్లియాతె ఇలాహియ్యాలో ఇట్లు వ్రాసిరి. నేను ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో జన్మించకపోయినచో వారిని అనుసరించకపోయినచో ప్రపంచములో గల పర్వతములకు సమానంగా నా కర్మలున్నను నేనీ దైవవాణి సత్కారమును పొందేవాడిని కాదు. ఎందుకనగా ఇప్పుడు ముహమ్మదీయ ప్రవక్తృత్వము తప్ప మిగతా ప్రవక్తృత్వములన్ని

మూయబడినవి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులే. వారి దైవవాణీలు కూడ పవిత్ర ఖుర్ఆన్ అనుసరణ, దాని వివరణలోనే గలవు. నవూజుబిల్లాహ్ మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దైవవాణీలను పవిత్ర ఖుర్ఆన్ కంటే గొప్పగా భావించినచో ధన త్యాగములు చేసి ప్రపంచములో పవిత్ర ఖుర్ఆన్ అనువాదములు ప్రచురించకపోయేవారము. వాటికి బదులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దైవవాణీలను ప్రచురించేవారము. ఇప్పటి వరకు 75 భాషలలో పవిత్ర ఖుర్ఆన్ సంపూర్ణ అనువాదములు ప్రచురించబడెను. ఇంకా కొన్ని భాషలలో అనువాము కొనసాగుచున్నది. 111 భాషలలో పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల అనువాదమును ప్రచురించినాము. పెద్ద పెద్ద ఇస్లామీయ ప్రభుత్వములు, ఆర్థికంగా బలమైన సంస్థలు ఎన్ని భాషలలో పవిత్ర ఖుర్ఆన్ అనువాదములు ప్రచురించిరో చెప్పగలరు.

ఖాతమున్నబియ్యీన్ నిజమైన అర్థము, భావమును అహ్మదీయులమైన మేము గ్రహించినాము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అను ప్రచారము కూడ ప్రపంచములోని విభిన్న దేశములలో తమ తమ భాషలలో అహ్మదీయులే చేయుచున్నారు. అయినను నవూజుబిల్లాహ్ అహ్మదీయులు ఖత్మె నబువ్వత్‌ను నమ్మరని వీరు ఆరోపిస్తారు. ఖత్మె నబువ్వత్ అర్థము, భావము ఏ విధముగా మాకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినారో దాని సమీపానికి కూడ ఖత్మె నబువ్వత్ పతాకము మోపుచున్నామని ప్రకటించుకుంటున్న వీరు చేరలేరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్‌గా నమ్మమని నా పై నా జమాఅత్‌పై ఆరోపణ గలదు. ఇది మా పై గొప్ప ఆరోపణ. మేమెంత జ్ఞానము, అవగాహనతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియాగా నమ్ముతామో, విశ్వసించుతామో దానిలోని లక్షవ వంతు కూడ ఇతరులు విశ్వసించరు. వారికా స్థాయి కూడ లేదు. ఖాతముల్ అన్బియాలో గల వాస్తవము, గుప్తమును వారు అర్థము చేసుకోరు. వారు తాత ముత్తాతలతో ఒక పదము మాత్రమే విన్నారు. కాని దాని వాస్తవికత వారికి తెలియదు. ఖత్మె నబువ్వత్ ఏమిటో వారికి తెలయిదు. దానిని విశ్వసించు భావము తెలియదు. మేము సంపూర్ణ జ్ఞానముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియాగా నమ్ముతామని అల్లాహ్ తఆలాకు బాగుగా తెలుసు. ఖత్మె నబువ్వత్ వాస్తవికతను అల్లాహ్ తఆలా మాకు ఏ విధముగా తెలిపినాడనగా దానితో మేమొక ఆనందమును పొందుచున్నాము. ఈ చెలిమ నుండి నీరు త్రాగిన వారు తప్ప మిగతా వారు దానిని ఊహించలేరు కూడ.

ఖత్మె నబువ్వత్ యదార్థమును తెలుపుచు మరో చోట ఇట్లనిరి. ఖాతముల్ ముమినీన్, ఖాతముల్ ఆరిఫీన్, ఖాతమున్నబియ్యీన్ అయిన ప్రవక్తను అల్లాహ్ తఆలా మాకు ప్రసాదించెను. సర్వ శ్రేష్టమైన గ్రంథమును మాకు బహుకరించెను. ఖాతమున్నబియ్యీన్ అయిన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రవక్తృత్వము అంతమయ్యెను. ఉరి వేసి చంపినట్లు అది అంతము కాలేదు. ఇలా ముగించుట గర్వించదగ్గ విషయము కాదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రవక్తృత్వము అంతమగుట అనగా ప్రవక్తృత్వ విశిష్టతలన్ని వారికి లభించినవని అర్థము. ఆదమ్ నుండి మరియమ్మ కుమారుడు మసీహ్ వరకు లభించిన వివిధ విశిష్టతలన్ని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలో చేర్చబడినవి. ఈ విధముగా సహజముగనే వారు ఖాతమున్నబియ్యీన్ అయినారు. గత

గ్రంథములలో యున్న విభిన్న ఆదేశములు, ఉపదేశములు పవిత్ర ఖుర్‌ఆన్‌లో చేర్చబడినవి. అందుకే పవిత్ర ఖుర్‌ఆన్ సర్వోన్నత గ్రంధముగా నిలిచెను.

ఈ వాస్తవము మా వ్యతిరేకులకు తెలియదు. ధర్మ విద్వాంసుల గుప్పిట్లో చిక్కుకొన్న సామాన్య ప్రజలను వారు బయటికి పోనివ్వడం లేదు. వారిని అనుసరించేవారికి ఈ వాస్తవము తెలిసినచో ధర్మమును వ్యాపారముగా మార్చుకున్న వీరి వ్యాపారము నష్టాల పాలగును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. దైవ ఏకత్వము, ఆంహ్రజత్ సల్లం ప్రవక్తృత్వ స్థానమును నేడు ప్రపంచములోని ప్రతి కోణము, పట్టణము, గ్రామము, వీధిలో అహ్మదియ్య జమాఅత్ వ్యాపిపంజేయుచున్నది. ఖత్మె నబువ్వత్ నిజమైన భావము, వారిపై అవతరించిన శాసనము తెలిసినవారము మేమే. ఇతర మతములకు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి గురించి విడమరచి చెప్పింది హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మాత్రమే. ఇంతే కాక గత ప్రవక్తల బోధలో ఎంతగా మార్పులు చోటు చేసుకున్నాయనగా వాటి ప్రవక్తల స్థాయి, సత్యము తెలియడం లేదని కూడ వారు తెలిపిరి. గత ప్రవక్తల స్థాయి, సత్యమును తెలుపుట కూడ వారి సల్లం గొప్పతనమే.

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..................................................................

..................................................................

..................................................................